## బౌరం పేట సింహ పురి కాలనీ

# పార్కు స్థలంలో ఆక్రమ నిర్మాణాలు కూల్చివేతలు





**సింహపురి కాలనీ ఏ- బ్లాక్ లో అక్రమ ప్రహరీ గోడ నేలమట్టం..**

**కమిషనర్ సత్యనారాయణ టౌన్ ప్లానింగ్ అధికారి సంజునా ఆధ్వర్యంలో కూల్చివేతలు**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 28:** పార్కు స్థలాలు కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరిక.. దుండిగల్ మున్సిపల్ పరిధి బౌరంపేట్ సింహపురి కాలనీలో పార్కు స్థలం కబ్జా ను మున్సిపల్ అధికారులు బుధవారం కూల్చివేశారు.. దినపత్రిక లో బుధవారం వచ్చిన "పార్కు స్థలాలకు.. రిజిస్ట్రేషన్‌లు" అన్న వార్తా కథనానికి కమిషనర్ సత్యనారాయణ టౌన్ ప్లానింగ్ అధికారిని సంజునా స్పందించి దగ్గరుండి కూల్చివేశారు.. సర్వే నెం.442, 443 ఏ -బ్లాక్ లో 122 ప్లాట్ అపార్ట్ మెంట్ పక్కనే ఉన్న పార్కు స్థలంలో కొంత భాగం,111.80 గజాలు విభజించి 122/1 గా దయాకర్ రెడ్డి అనే వ్యక్తి, శ్రీరాములు అనే వ్యక్తికి గత నెలలో (2024 జులై) లో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసినట్లు స్థానికులు ఇచ్చిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లో స్పష్టంగా చూపించారు.. సింహపురి కాలనీ కబ్జాలపై వచ్చిన వార్తా కథనానికి చర్యలు చేపట్టడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.. అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ పార్కు స్థలానికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.. అదేవిధంగా తప్పుడు రిజిస్ట్రేషన్ ను రద్దు చేయించాలని తెలిపారు.. సింహపురి కాలనీలో మరికొన్ని పార్కులు కబ్జా చేసేందుకు సిద్దంగా ఉన్నారని పార్కు స్థలాలు పరిరక్షణకు ముందస్తుగా చర్యలు తీసుకొని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు..

## కనుల పండుగ భువన

# విజయం ఆత్మీయ సమ్మేళనం




**.భువన విజయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు**

**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి ఆగష్టు 28:** తెలుగు భాష అభ్యున్నతికి ఏర్పాటు చేసుకున్న భువన విజయం నాల్గవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం మూడు చింతల పల్లి మండలం అద్రాస్ పల్లి గ్రామం నిపున్ ఫామ్ లో వార్షికోత్సవం సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండుగ జరిగింది. 2020 జూలై 22వ తేదీన భువన విజయం సమూహం ఏర్పాటయిందని ప్రతినిధి నారాయణ సరిత తెలిపారు. నాటి నుంచి నేటికీ తెలుగు భాష అభివృద్ధిలో భాగంగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రముఖ రచయితలు అందించిన కవితలు వ్యాసాలు సమీక్షలు తెలుగు వెలుగులో భవిష్యత్ తరాలకు అందించాలనే తాపత్రయంతో భువన విజయం కృషి చేస్తుందని చెప్పారు. ప్రతి ఏటా భువన విజయం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకొని తెలుగు సంగీత సాహిత్యాలకు సంబంధించిన అంశాలపై కులంకుశంగా చర్చించి విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. వార్షికోత్సవ సందర్భంగా పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో బాధ్యతలు నిర్వహిస్తూనే తెలుగు భాష అభ్యున్నతికి వివిధ హోదాల్లో ఉన్న అధికారులు సేవ చేస్తున్నారు.

ఈ ఆత్మీయ సమ్మేళనంలో భువన విజయం సమూహం ప్రతినిధులు బివి నారాయణ ఎం.సరితా రెడ్డి సిహెచ్.సబితా రెడ్డి జాతీయ రహదారులు వరంగల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. విద్యాసాగర్ జియా లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎంఎస్ కుమార్ సర్వేయర్ పూసపాటి ఝాన్సీ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి విష్ణు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టీడీపీలోకి ఓ ఎమ్మెల్యే?



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు ఆగష్టు 28:** తెలంగాణ టీడీపీని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు. తెలంగాణ అసెంబ్లీలో టీడీపీకి ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఓ ఎమ్మెల్యే టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే చంద్రబాబుతో చర్చలు కూడా పూర్తయ్యాయని సమాచారం. ఓ ఎమ్మెల్యే మాత్రమే కాదు మరి కొంత మంది సీనియర్ నేతలు బ్యాక్ టు టీడీపీ అన్న పద్దతిలో ఉన్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## నూర్ బాషా సంఘం అధ్యక్షుడు రబ్ ను సన్మానించిన బిజెపి నాయకులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగష్టు 28:** నూర్ బాషా (ముస్లిం) సంఘం ఎన్నికల్లో ఇటీవల అబ్దుల్ రబ్ విజయం సాధించగా బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించిన మెట్ పల్లి బిజెపి పార్టీ నాయకులు ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి న్యాయవాది వడ్డేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రబ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని సంఘం సభ్యులకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు పిప్పెర శేఖర్ బిజెపి నాయకులు గుంటుక హనుమాండ్లు భోగ దత్తాత్రేయ మిట్టపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా


# కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన ర్యాలీ



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగష్టు 28:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగస్తులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చలేదని సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ మినిమం టైం స్కేల్ అమలు చేయాలని జిల్లా కలెక్టరేట్ ల వద్ద నిరసన దీక్షా మహా ర్యాలీ గత సంవత్సరం సెప్టెంబరు 13తేదీన సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 13/09/2023 న టిపిసిసి అధ్యక్షులు హోదాలో హన్మకొండ లో పాల్గొని సమగ్ర శిక్షా ఉద్యోగులను కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన నెల రోజులలో రెగ్యులర్ చేస్తామని బేసిక్ పే మినిమం టైం స్కేల్ అమలు పలు సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కాగా మంత్రులు అందరిని గత 9 నెలల్లో అనేక సార్లు కలిసి న్యాయం చెయ్యాలని వినతి పత్రాలు సమర్పించినా ఇప్పటికీ న్యాయం జరగలేదని తెలిపారు అలాగే ఇప్పటికే 169 మంది ఉద్యోగులు వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారని ఐనా ప్రభుత్వం చిల్లి గవ్వ ఇవ్వకుండా మరణం లో కూడా న్యాయం జరగలేదు. 61 సంవత్సరాలు నిండిన వారిని నిర్దాక్షిణ్యంగా అన్యాయంగా వంద మందికి పైన ఉద్యోగులను తొలగించారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కూడా ఇవ్వలేదని కావున దశల వారీగా పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు ర్యాలీలు సమావేశాలు నిర్వహించి సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే వరకు పోరాటం చేస్తామని సమస్యల పరిష్కారం కొరకు సమ్మెకు కూడా సిద్ధంగా ఉన్నామని సమగ్ర ఉద్యోగులు తెలిపారు అనంతరం జిల్లా విద్యాధికారి కి వినతి పత్రం అందజేశారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయం కోసం కృషి చేయాలి

**బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కడియం రామచంద్రయ్య**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి కడియం రామచంద్రయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్ళి వివరిస్తూ మండల వ్యాప్తంగా బిజెపి పార్టీ మరింత బలపడే లా సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు దేశబోయిన నాగరాజు మండల సభ్యత్వ కన్వీనర్ మండల ప్రధాన కార్యదర్శి లు కోత్తోజు నవీన్ కుమార్ లింగాల నరసింహ గౌడ్ మండల ఉపాధ్యక్షులు మరాటి కుమారస్వామి మద్ది నరేందర్ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు బిరుమల్లు యువ మోర్చా అధ్యక్షులు గోలి సుమన్ ప్రధాన కార్యదర్శి బోయిన యాకస్వామి అడ్డ గూడూరు బూత్ అధ్యక్షులు కూరాకుల యాదగిరి కృష్ణారెడ్డి అంజి పేట బూత్ అధ్యక్షులు నిమ్మల ఈశ్వర్ గౌడ్ చిన్నపాడిశాల బూత్ అధ్యక్షులు దొబ్బెటి సంజీవ్ నరేష్ రాపాక మల్కాపురి వెంకటయ్య అనంతాచార్యులు నక్క నరేష్ నక్క ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న వెల్దేవి గ్రామ మంచినీటి ట్యాంక్

**వాటర్ ట్యాంక్ ఇనుప కడ్డీలు తేలి పైకప్పు పెచ్చులు కింద పడుతున్నా పట్టించుకోని అధికారులు**

**శిథిలావస్థలో ఉన్న ట్యాంకును కూలగొట్టి కొత్త ట్యాంక్ నిర్మించాలని వెల్దేవి గ్రామ ప్రజలు విజ్ఞప్తి**




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్తకు చేరుకుంది. 25 సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్తకు చేరింది ఇనుప కడ్డీలు తేలి పైకప్పు పెచ్చులు ఊడి కింద పడుతుందటం తో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.అలాగే ట్యాంక్ కి ఉన్న ఇనుప మెట్లు పూర్తిగా ధ్వంసం కావడం తో ఇనుప మెట్ల పై కోతులు ఎగురుతుండడంతో ఎప్పుడు విరిగి పడుతుందో అని ట్యాంక్ చుట్టూ ఉన్న ఇండ్ల కుటుంబాలు గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు .అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారని తెలియజేశారు ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి శిథిలావస్థకు చేరినా ప్రమాదకరం గా మారిన పాత వాటర్ ట్యాంక్ ని కూల్చివేసి నూతన ట్యాంకును నిర్మించాలని కాలనీ వాసులు గ్రామ ప్రజలు కోరుతున్నారు..

## 'సత్యమేవ జయతే' అంటోన్న బిఆర్ ఎస్ శ్రేణులు ఎమ్మెల్సీ కవితకు బెయిల్ పట్ల సంబరాలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగష్టు 28:** ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మెట్ పల్లి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు 20 నెలల పాటు ఇన్వెస్టిగేషన్ చేసినా 5 నెలలు జైలులో ఉంచి 493 మంది సాక్షులను విచారించిన నేరం రుజువు కాలేదని ఎంపిపి మారు సాయి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జావీద్ పుల్ల జగన్ గౌడ్ గజం రవి బర్ల అర్జున్ పెద్దాపూర్ మాజీ సర్పంచ్ రవి మొరపు తేజ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యుడు అభిషేక్ సింగ్వి ని అభినందించిన కొమిరెడ్డి కరంచంద్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగష్టు 28:** రాజ్యసభ సభ్యుడిగా కాంగ్రెస్ నుంచి అభిషేక్ మనుసింగ్వి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ మను సింగ్వి ని ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు

